**కత్తీ నాగరకత దాడిచేస్తే ఒకప్పుడు జలపాతంలా కనిపించిన పర్వతి కూడా ఈనాడు కుష్ఠు కాలువగా మారిందని రచయిత వాపోతాడు.**


చుట్టూ ఆడించి "ఇదే నా అత్యేసియల్ల"ని గెంతేవాడట. అరని కండల పొందిక, పొంగు, రంగు, పొంకం నేనూ పంచు కున్నానన్న గర్వం నాది.

తాతమ్మది పందెం గుర్రం పరుగు. శరీర సుఖమైనాని ఆత్మ శక్తి యొగని పరుగది. అరనిక లేని సౌందర్యాన్ని నేను పొంది, లోకంలో బ్రతికి, ప్రేమించి, తెలుసుకుని, ఆలోచించి, యిచ్చిపుచ్చుకుని, నవ్వుతూ బ్రతకాలనే తాపత్రయపడు తున్న వయసు నాది.

ప్రేమకు నాలుగు స్వరూపాలిచ్చినా నెగలేక భ్రాతృభావంలేని నా సంఘానికి దూరంగా యెటో పోదామన్న తహతహతో ఆ రోజుల్లో చేసిన ఒంటరి ప్రయాణాల్లో అదొకటి.


కొండల్లోనున్న "సుంకి" దాటి "పొట్టంగి" వేపు వెళ్తుంటే యిటూ, అటూ యిక్కడా, అక్కడా, కొండలమీదా, చెరియల్లోనూ పువ్వుల పసుపురంగు చీరలు యెగురుతున్నట్లు నైజరు పంట.

పొట్టంగిలో ఆగి రహదారి బంగళా వరండా మీదనించి చూస్తే ఈ కొండల మధ్య వెలుగుతున్న విశ్వం నానా రూపాలతో కనిపించి, అందులో ఆత్రుతతో లీనమైపోవాలని దిగిపోయాను. ప్రకృతి ప్రతిరూపంగా కదిలే అపురూపమైన ఆకారం కోసం నా దృష్టి లగ్నమైపోయింది. అలా వెతుక్కుంటూ వెళ్తా "గునాబెడా" దాటాను. అప్పుడే సాయంత్రమౌతోంది. చిన్న చలివేస్తోంది. అక్కడకు కోరాపుట్ తొమ్మిది మైళ్ళు. ఆ రాత్రి అక్కడ




# నైజరువేన

బలివాడ కాంతారావు



కళావాహిని, మద్రాసు ఐదవ వార్షికోత్సవం సందర్భంగా తమ బిల్డింగ్‌ఫండ్ కొసం ఏర్పాటు చేసిన లక్కీడిప్‌లో జయప్రదనుంచి బహుమతి స్వీకరిస్తోన్న శ్రీమతి సరళా సూర్యారావు (మాజీ రాష్ట్రపతి వి. వి. గిరి కుమార్తె)

సర్క్యూట్ హౌస్‌లో వుంటానని అనుకున్నాను.

అంతలో చప్పున నా దృష్టి నా కుడివేపు మళ్ళింది. నాలుగు గజాలు కారు పోనిచ్చి రోడ్డువార కారు ఆపాను. ఏదో రిపేరు వచ్చినట్లు ఒకసారి చూశానేగాని నా చూపు ఆ కొండల మధ్యలో నున్న చిన్న కాలిబాటమీద ఒంటరిగా రివ్వున వస్తున్న యువతి వేపే వుంది. పచ్చని ప్రకృతి పదిలంగా ప్రపంచానికి అందిచ్చిన కానుక యిది. భూమంత అడవి మధ్యలో లేని ఈ కొండల్లో విడిచిపెట్టిపోయి వుంటుంది. ఇక్కడి రాళ్ళ రంగును పులుముకొని ఈ చెట్ల పచ్చదనం కప్పుకుని నా దగ్గరకు వస్తూ ఒక్కసారి చిరుతపులిలా గెంతి రోడ్డు రెండో వేపువున్న కాలిబాట మీద పరుగు నడకలతో పోతోంది. వెళిపోతూ ఒకసారి తిరిగి చూసింది. ఆ నల్లని మెట్టపై ఒకటే ఒక బంతిపువ్వు. ఆ దగ్గరలో నున్న కోయ గ్రామం ఆమె చేరుకునే వరకు చూస్తున్నాను. కొంత సేపట్లో ఆ ఊరునించే పది మంది నా వేపు రావటం చూశాను, అక్కడినించి పారిపోవడం యిష్టం లేక కారుకు యేదో రిపేరు చేస్తున్నట్లు నటించాను.

వచ్చిన వాళ్ళకు నా భాష రాదు. వాళ్ళ భాష నాకు అర్థం కాదు. సైగలతో వాళ్ళు చెప్పిన దాన్ని బట్టి చీకటిపడ్తోంది వాళ్ళ ఊరు రమ్మనమని ఆహ్వానిస్తున్నారు. ఆ పిలుపు కోసమే ఆగిన నేను కారువేపు చూస్తుంటే దాని నెవరూ ముట్టుకోరని హామీ యిచ్చి నన్ను వెంట తీసుకపోయారు. నాలుగడుగులు వేశాక వీళ్ళలో నలుగురు ముందు పరుగెత్తారు. ఏం చేస్తారో ఏమోనని అనుమానంతోనే నడుస్తున్నాను. గ్రామ శివార్లకు వెళ్ళేసరికి గ్రామంనించి డోలూ, సన్నాయి నాగస్వరంతో నాకు స్వాగతం యిచ్చారు. ఆ రాత్రి కూడా ఆ స్వరమే వినిపించింది. నన్ను గ్రామం మధ్యలోనున్న మర్రిచెట్టు క్రింద దిమ్మమీద కూర్చోబెట్టారు. నా మెడలో ఒక బంతిపూల దండ వేశారు. ఒక పెద్ద నాగులా ఆడామగా నిల్చొని నాగస్వరం వూదుతుంటే చాలా ఉధృతంగా కదులుతూ గదబ నృత్యం చేశారు. పడగలా ముందు చిన్న గుడ్డను పట్టుకుని భంగిమలు మారుస్తూ ఈ నాట్యం చేసే తోరణాన్ని నడుపుతోంది పచ్చని చీర కట్టుకున్న పర్వతి. ఎటువంటి అరమరికలు లేవు. ఆ ఆడామగా అంతా నడుమూ చేయీ కలుపుతూ చేస్తున్న నృత్యం అది. నేనూ చివర్లో వాళ్ళతో చేతులు కలిపాను. ఒకే బిగిలో వాళ్ళు రెండు గంటలు నాట్యం చేసినా అలసిపోలేదు. వాళ్ళతోపాటు నేనూ ఆ తియ్యని "సాలాబ్" కల్లు తాగాను.

ఆ ఊరు చిక్కురపార. గ్రామపెద్ద ఇంటి బయట ఆ రాత్రి వెన్నెల్లో కొంతసేపు నిల్చున్నాను. ఎన్నిచోట్లో యెన్ని విధాలుగా వెతికినా దొరకని తృప్తి నాలో కలిగింది. ఉదయమే లేచి ఊరి బయట కొండవార నీటివాగువేపు వెళ్ళాను. ఎర్రని బింబం వెలుగు బాణాలతో పొగమంచును చీల్చుతూ ప్రకాశిస్తోంది. నీటివాగు దగ్గర పళ్ళు తోముకుని తల యెత్తాను. మట్టి కుండలో నీరు నింపుతున్న పర్వతి కనిపించింది. ఊరికి ఒక మూలనున్న ఆమె ఇంటి వేపు చేయి చూపించింది. నిండు కుండను నెత్తిన పెట్టుకుని నాతోరా అన్నట్లు సైగ చేసింది. నిన్న సాయంత్రం కారు దగ్గర ఈ వేళ ఉదయం నీటి వాగు దగ్గర ఈమె ఒక్కలానే వుంది. నడక అదే- చూపు అదే. వెంటపోతూ కాలికేదో తగిలినట్లు నే నాగితే ఆమె తిరిగినప్పుడు ఆ ముఖంలో విచిత్రమైన వెలుగుకోసం తలెత్తాను. ఆ నునుపైన శరీరం మెలికలు తిరగ్గానే నా కాళ్ళు భూమ్మీద లేవు. కొంత దూరం నడిచాక లేని దాహం నటిస్తే నెత్తిమీద కడవ దింపి ప్రక్కకు వంగి నీరు పోస్తే నా దృష్టి వేరోవంకకు తిరిగింది. నీరు దిగువ నేలను తడిపింది.

చిన్న పాక చక్కని పాక. చుట్టూ పేడతో అలికిన గోడలపై తెల్లని ముగ్గులు ఉన్న ఒకే గుమ్మానికి తడక తలుపు. ఆ తలుపుపై విల్లమ్ములు పట్టుకుని పరుగెత్తే వేటగాని బొమ్మ, ఆ యింటి నానుకుని పడమర వేపు నూనెగింజలిచ్చే నైజరు పంటతో నిండిన పొలాలు. ఆ పసుపు రంగు పువ్వుల తివాసీతో కప్పుకున్న భూమి మధ్యలో ఒకే ఒక చెట్టు. ఆ ముదర మామిడి చెట్టుకున్న పెద్దతొర్ర కనిపిస్తోంది.

ఆమె గొంతుక వినిపించింది. ఇంట్లోకి రమ్మని సైగ చేసింది. వరండా మీద నిల్చొనే లోనికి చూశాను. తుంగచాప మీద ఒక నల్లని మనిషి నిద్దర పోతున్నాడు. గోచీ తప్పించి ఒంటిమీద ఇంకో గుడ్డలేదు. వెనుతిరిగి పడుకున్న సింహంలా వున్నాడు. వాడిని తట్టి లేపింది. విసుక్కుంటూ లేచి నన్ను చూడగానే గాభరాగా లేచిపోయాడు. పర్వతి యేం చెప్పిందో యేమో సోమూగాడి ముఖం చేటంతయి అంత పెద్ద నవ్వునవ్వాడు? వెంటనే చేతిలో చిన్న మట్టి చెంబును పట్టుకుని మామిడి చెట్టువేపు పరిగెత్తాడు.

ఇంట్లో పర్వతి- వరండాలో నేను. ఇద్దరం చూసుకున్నాం. నా దిష్టితో పర్వతి అందం పెరిగిందిగానీ, తరిగిపోలేదు. నేను సివంగిని, నువ్వు నక్కవన్నట్లు నా చూపులు ఆమెలో యెటువంటి సంచలనం కలిగించలేదు. మనసులో కోరిక ఒక నవ్వు రూపంలోనైనా రాలలేదు. నా దగ్గరగా వచ్చి నన్ను పాక బయటకు తీసుక వస్తుంటే యింతకన్నా ప్రీతినిచ్చే వస్తువు యిక నాకు దొరకదని తస్కరించాలనుకున్నాను. కానీ భయం!

సోముగాడు నేను చూస్తుండగానే మామిడిచెట్టు యెగబ్రాకాడు. ఆ తొర్రలో

చేయిపెట్టి ఏదో తీస్తున్నాడు. కొంత సేపయ్యాక దిగి మా వేపే పరుగెత్తుకొని వచ్చాడు. అప్పటికే నేను దూదిలా అయిపోయాను. నన్ను లోనికి తీసుకవెళ్ళారు. పర్వతి నన్ను చాపమీద కూర్చోబెట్టింది. ఆ మట్టి చెంబు మొగిడి చేతినించి తీసుకొని నా చేత పెట్టి తాగు అన్నట్లు సైగజేసింది. పసుపు పచ్చగా పాము విషంలా కనిపిస్తోంది. నేను సంశయిస్తుంటే చప్పున పర్వతి మూడు వ్రేళ్ళమించి ఒక వేలు సోము నోటిలో పెట్టింది. వాడు చప్పరించాక రెండో వేలిని ఆమె నోట్లో పెట్టుకొని చప్పరించి మూడో వేలును నానోట్లో పెట్టడానికి వచ్చింది. సిగ్గుపడ్డాను.

తరవాత తెలిసింది. ఇది నైజరుతేనె అని. ఈ కాలంలో తేనె టీగలు ఈ పసుపు పచ్చని నైజరు పూలనించి సృష్టించిన తేనె ఈ రంగులోనే వుంటుందని. ఈ తేనెను పట్టునించి పిండి సోమూ తెచ్చాడు. తాగాను. అంతతీపి తేనెను నే నెప్పుడూ యిదివరకు తాగలేదు. అక్కడక్కడా తేనె టీగల కాట్లతో బొబ్బలు దేరినా పట్టింపు చేసుకోకుండా తృప్తితో పెళ్ళాన్ని వెంట వేసుకుని నన్ను సాగనంపాడు.

అందరి దగ్గరా సెలవు తీసుకుని కారు దగ్గరకు వచ్చాను. నా చుట్టూ అంతా గుమిగూడారు. నాకేం చెయ్యాలో తోచలేదు. నా కారుపై ఎవరూ చేయివేయని న్యాయం ఇక్కడ వుంది. నా సంఘం సృష్టించిన విలువలను యిక్కడ విడిచిపెట్టాలని తట్టలేదు. నేనిచ్చిన పది రూపాయల నోట్లను ఆ గ్రామ పెద్ద పట్టుకుని పకపక నవ్వాడు. ఒక నోటు చింపడానికి పోయి కోపంతో తన గోచీ చివర చింపుకున్నాడు. ఆ పది కాగితాలు నా జేబులో పెట్టి ఏమన్నాడో యేమిటో నేనొక భూతాన్నో, పిశాచాన్నో అన్నట్లు అంతా నన్ను వదలి వెనుకకు చూడకుండా వాళ్ళ ఊరివేపు పరుగెత్తారు. అలా కారు స్టీరింగు పట్టుకుని చాలసేపు కూలబడి విధిలేక మళ్ళీ వెనుకకు తిరిగాను.

మళ్ళీ పదేళ్ళకు ఈనాడు ఆ త్రోవలో పడ్డాను. నా సంఘం. మీ సంఘమే కాబట్టి మీ అందరూ పడుతున్న బాధలులాంటివే నావీను. పోతే నేను బాధలు, భీతి, అసూయా, అసహనం, పోటీ గీటీ అంతా బతకడానికి అవసరం అన్నట్లు కావు కావు మని కాకిలా అరచిన జీవితంనుంచి బయట పడాలనే కాంక్షను కాల్చుకోలేకపోయాను. అరమరికలు లేని ఆనాటి వాళ్ళతో కొన్నాళ్లు గడిపితే మనశ్శాంతి వస్తుందని కోరాపుట్‌లో అర్జంటు పని వుందని భార్యా బిడ్డల్ని వెంట రానివ్వక ఒంటరిగానే కారులో వస్తున్నాను.

సుంకు దాటాను. పొట్టంగి నేను క్రితం సంవత్సరం చూసిన యింగ్లాండులో గ్రామసీమలా వుంది. ఆనాటి వాతావరణం మారలేదు. ఆనాటి పసుపు పచ్చని పూలవనాలు ఈనాడూ వున్నయ్. ఆనాడు గ్రోలిన తియ్యని నైజరు తేనెను ఈనాడూ గ్రోలాలని యెక్కడా ఆగకుండా ఆతృతతో అదే మైలురాయి దగ్గర కారును ఆపాను.

చిక్కరపార: రోడ్డుమీద నిల్చొని అటు చూస్తే పెంకుటిల్లు కనిపించింది. నమ్మలేక నాలుగడుగులు ముందుకు వేశాను. ఊరి మధ్యలోనున్న మర్రిచెట్టుకన్నా యెత్తుగా ఎలక్ట్రిక్ స్తంభం. చెప్పితేగానీ మనుషులు కారు దగ్గర కాపలాకు దొరకలేదు. అడిగితే గానీ యిక్కడ ఇప్పుడు యేమీ దొరకటం లేదు. సాలాబ్ కల్లు అడిగితే వంట సారా. దొరుకుతోంది. బేరాలాడాకే గదబ నృత్యం గుడ్డిదీపంలేదు. ట్యూబ్‌లైటుక్రింద లయలేని నృత్యంఅంతా కృత్రిమంగా కనిపించింది. విధిలేక గెంతుతున్నారు. డబ్బు పంచుకుంటామని గెంతుతున్నారు. ఆ లయ విన్యాసం లేదు. దెబ్బతిన్న పాములా గుంపు కదలుతోంది.

గదిలో మంచం. నన్ను వాళ్ళు నమ్మనట్లు – నేను వాళ్ళను నమ్మనట్లు గడియలు వేసుకున్నారు. ఉదయమే లేచాను. కొండ చరియలోని నీటి వాగు వేపు వెళ్ళాను. ఆడవాళ్ళు నీరు మోస్తున్నారు. మట్టికుండలే కావు, యిత్తడి బిందెలు. స్టెయిన్‌లెస్ స్టీలు చెంబులు కనిపించాయి. నేను ముఖం కడుక్కుంటుంటే అంతా నావేపే అనుమానంగా చూస్తున్నారు. అక్కడనించి చూస్తే మామిడిచెట్టు కనపడలేదు. ఇక్కడకు కొత్తగా వచ్చిన విమానాలు తయారు చేసే ఫ్యాక్టరీ సిబ్బంది వంట చేసుకోడానికి బొగ్గుల రూపంలో రవాణా అయిపోయిందని తరవాత తెలుసుకున్నాను. నాకు తియ్యని తేనె ఇచ్చినచెట్టు పచ్చని మామిడి చెట్టు వ్యాపార దృష్టితో ఒక్క వేటుతో ఎండిపోయి బొగ్గయిపోయింది. ఐనా ఆ ఊరి చివర నైజరు పండే పొలాల గట్టున వున్న ఆ పాకవేపు నా కాళ్ళు అనుకోకుండా కదిలాయి.

అక్కడ వున్న పర్వతీ మాత్రం మారదు. మారలేదు. ఆ బింకం పొంకం కాలం కన్నీటితో కరిగిపోదు. ఆమె నిత్యం నూతనంగా వుండే దేవకాంత నా దృష్టిలో!

పర్వతీ వాకిట్లో చేతిలో పిల్లకు పాలు పెట్తోంది. నన్ను చూడగానే సిగ్గుపడుతూ లేచి నిల్చుంది. నన్ను పోల్చుకుంది. మిగతా ముగ్గురు పిల్లలూ నా వేపు కొరకొరా చూస్తున్నారు. ఇదివరకులేని జాకెట్ ఇప్పుడు. పిల్లల తల్లయినా శరీరమంతా చప్పున యెర్రని చీరతో కప్పుకుంది. సోము విమానం కంపెనీలో తోటమాలిగా వున్నాడట.

"నైజరు తేనె" అన్నాను. ఒకసారి లోనికి వెళ్ళి ఒక గాజుసీసా తెచ్చింది. నా చేతపెట్టి దాని విలువతే అన్నట్లు చెయ్యి చాపింది. నోట్లో పోశాను. చిరు చేదు. పది రూపాయల నోటు చేతపెస్తే ఆమె నోటిలో పళ్ళన్ని భయంకరంగా కనిపించాయి.

ఆనాడు నాకో జలపాతంలా కనిపించిన పర్వతీ ఈనాడు కుళ్ళు కాలవైందని గబగబ రోడ్డువేపు కదిలాను. నావెంట పదిమంది గ్రామపెద్దలు నడిచారు. కారులో కూర్చుంటే అన్ని చేతులూ నావేపే తిరిగాయి. నా క్రోధాన్ని యిక అణచిపెట్టుకోలేక నా పర్సులోవున్న డబ్బంతా కాగితపు ముక్కల్లా వాళ్ళమీద జల్లేశాను.

ఈ పదేళ్ళలో నా కత్తి నాగరికత వీళ్ళపై కూడా దాడి చేసేసింది! ★


వేమన
పద్యరత్నాకరము
2500 పద్యములకు తాత్పర్యం
700 పేజీలు
వెల: రూ. 20/- పోస్టేజి అదనం.
బాలసరస్వతీ బుక్ డిపో
6. సుంకురామ చెట్టి వీథి.
మద్రాసు—600 001.
ఫోన్ : 29868.

ఉచితము! ఉచితము!
తెల్ల మచ్చలు
మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగి వివరాలు వ్రాసి ఉచితంగా ఒక పాకెట్ మందు పొందండి.
LALIT AYURVEDIC
PHARMACY (AJ)
P.o. Katrisarai (GAYA)